## చెత్త తొలగింపు

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్



ప్రభుత్వ దవాఖాన వద్ద చెత్తను తొలగించి శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది

కామారెడ్డి, ఫిబ్రవరి 15 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలోని చెత్త మున్సిపల్ అధికారులు తొలగింపజేయించారు. 'కంపుకొడుతున్న ప్రభుత్వ దవాఖాన' శీర్షికన 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. ప్రభుత్వ దవాఖానలోని చెత్తను తొలగించారు. దవాఖానకు వచ్చే రోగుల బంధువులు ఇష్టం వచ్చినట్లు చెత్తను ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయరాదని మున్సిపల్ అధికారులు సూచించారు.

### వ్యక్తి అదృశ్యం

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 15: కుటుంబ కలహాలతో కలతచెందిన వ్యక్తి అదృశ్యమైన ఘటన ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట్‌లో శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. లింగారెడ్డిపేట్ గ్రామానికి చెందిన నార్ల శంకర్ 20 ఏండ్లుగా లేబర్ పని చేస్తూ హైదరాబాద్‌లో జీవిస్తున్నాడు. గత నెలలో అతని తల్లి నార్ల బాలవ్వ మృతిచెందడంతో శంకర్ లింగారెడ్డిపేట్‌కు వచ్చాడు. కొన్ని రోజుల తర్వాత అతడి భార్య తిరిగి హైదరాబాద్‌కు వెళ్లి పనిచేసుకుందామనగా, నీవు వెళ్లు నేను తర్వాత వస్తాను అని చెప్పాడు. అప్పటి నుంచి అతడు లింగారెడ్డిపేట్‌లోని ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఫిబ్రవరి 12న సాయంత్రం శంకర్ తన భార్యకు ఫోన్‌చేసి లింగారెడ్డిపేట్‌కు రమ్మని పిలువగా, అతడి భార్య నేను రాను, నువ్వే హైదరాబాద్‌కు రాకపోతే నీపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తానని చెప్పడంతో శంకర్ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరకలేదు. శంకర్ భార్య సావిత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### జేఎల్‌గా ఎంపికైన గిరిజన యువకుడు

లింగంపేట, ఫిబ్రవరి 15 : లింగంపేట మండలం నల్లమడుగు చిన్న తండాకు చెందిన మాలోత్ రాంచందర్ జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైనట్లు తండావాసులు శనివారం తెలిపారు. జేఎల్ పరీక్షలు 2023 సెప్టెంబర్ మాసంలో రాసినట్లు తెలిపారు. గత సంవత్సరం జూలై మాసంలో ఫలితాలు విడుదల కాగా శుక్రవారం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో జుక్కల్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోస్టింగ్ లభించినట్లు తెలిపారు.

### మోటరు సైకిల్ చోరీ

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 15 : మండలంలోని నెమ్లి గ్రామంలోని బ్యాగరి కిష్టయ్యకు చెందిన టీవీఎస్ ఎక్సెల్ బండిని ఇంటి ముందు నుంచి దొంగలు ఎత్తుకెళ్లినట్లు ఎస్సై లావణ్య తెలిపారు. ఈ నెల 7వ తేదీన మోటరు సైకిల్‌ను దొంగలించారని బాధితుడు శనివారం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఆమె తెలిపారు.

# మాచారెడ్డి సొసైటీలో ఎరువుల కొరత

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు
- యూరియా బస్తా ప్రైవేట్‌లో రూ.330 నుంచి రూ.350కు విక్రయం




మాచారెడ్డి సొసైటీ కార్యాలయం

మాచారెడ్డి, ఫిబ్రవరి 15 : మాచారెడ్డి, పాల్వంచ మండలాల్లోని 36 గ్రామాలకు ఒకే సొసైటీ మాచారెడ్డిలో ఉన్నది. ఉమ్మడి మాచారెడ్డి మండలంలో వరి పంటను ఎక్కువగా సాగు చేస్తున్నారు. రైతులకు ఎరువులు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటల సాగు సమయంలో ఎరువులు లేకపోవడంతో బయట ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఎక్కువ ధరకు కొనాల్సి వస్తున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రూ.266 లకు లభించాల్సిన యూరియా బస్తా బయట ఫెర్టిలైజర్ షాపుల వద్ద నుంచి రూ.330 నుంచి 350కు కొనుగోలు చేస్తున్నారు. ఫరీద్‌పేట, భవానీపేట, ఎల్పుగొండ గోదాముల్లో యూరియా స్టాక్ లేదని, మాచారెడ్డి మండల కేంద్రంలోని గోదాంలో యూరియా అయిపోయిందని ఆర్డర్ పెట్టినట్లు సొసైటీ అధికారులు చెబుతున్నారు. సొసైటీలో లభించని ఎరువులు బయట షాపుల్లో విచ్చలవిడిగా ఎక్కువ ధరలకు ఏవిధంగా విక్రయిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. అధికారులు స్పందించి రైతులకు కావాల్సిన ఎరువులను వెంటనే తెప్పించాలని కోరుతున్నారు. రైతులకు అవసరం ఉన్న ఎరువులను తెప్పించి గ్రామాలకు పంపించాలని కోరతున్నారు.

### ఒకరిపై కేసు నమోదు

భిక్కనూరు, ఫిబ్రవరి 15 : బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసి రూ.15 వేల జరిమానా విధించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన పెరిక శ్రీనివాస్‌కు గతంలో ఓ దొంగతనం కేసులో ప్రమేయం ఉంది. అతడిని ఈ నెల 5న తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఆ బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ఈ నెల 10న ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను అకారణంగా కొట్టినందున, అతనిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట హాజరు పర్చగా బైండోవర్ నిబంధనలు ఉల్లఘించినందున తహసీల్దార్ అతనికి రూ.15 వేల జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

### కారు, ఆటో ఢీ ఇద్దరికి గాయాలు

నస్రుల్లాబాద్ ఫిబ్రవరి 15 : మండలంలోని నెమ్లి గ్రామ సాయిబాబా ఆలయంలో వద్ద ఆటో,కారు ఢీకొని ఇద్దరికి గాయాలైనట్లు ఎస్సై లావణ్య తెలిపారు. బాన్సువాడ పట్టణానికి చెందిన సయ్యద్ ఇసాక్ శుక్రవారం సాయంత్రం తన ఆటోలో ప్రయాణికులను తీసుకుని వర్ని నుంచి బాన్సువాడ వెళ్తుండగా సాయి బాబా ఆలయం వద్ద ఎదురుగా అతి వేగంగా వస్తున్న కారు ఆటోను ఢీ కొనడంతో అందులో ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలు కాగా చికిత్స నిమిత్తం బాన్సువాడ దవాఖాకు తరలించినట్లు ఆమె తెలిపారు. కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

### ఈ నెల 18న జాబ్ మేళా

కామారెడ్డి, ఫిబ్రవరి 15 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో టీఎస్‌కేసీ, అప్‌గ్రేడ్ వారి సౌజన్యంతో హెచ్‌డీఎఫ్‌సీ అండ్ యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్‌లో శాశ్వత ప్రాతిపదికన నియామకాల కోసం ఈ నెల 18వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఏదైనా డిగ్రీ లేదా బీటెక్‌లో 50 శాతం మార్కులు కలిగి ఉండాలని తెలిపారు. 30 ఏండ్లలోపు వయస్సు ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు 18న ఉదయం 10.30 గంటలలోగా సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాల టీఎస్‌కేసీ విభాగంలో లేదా బ్యాంకు ప్రతినిధి కుమార్‌ను 8106764653 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



నివాళులర్పిస్తున్నా సమగ్ర శిక్ష ఉద్యోగులు

మాచారెడ్డి, ఫిబ్రవరి 15 : విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సీఆర్పీల కుటుంబాలను ఆదుకొని ప్రభుత్వం వెంటనే రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని మాచారెడ్డి మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా చేగుంట మండలం మక్కరాజ్‌పేట జడ్పీహెచ్‌ఎస్ కాంప్లెక్స్‌లో పని చేస్తున్న ఇద్దరు సీఆర్పీలు రమేశ్, ఎర్ర శ్రీనివాస్ కాంప్లెక్స్ పాఠశాల నుంచి ఎమ్మార్సీ కార్యాలయానికి వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారని తెలిపారు. దీంతో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని, వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతకుముందు వారి చిత్రపటాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఆర్పీలు దేవసంజీవ్, నరేశ్, సరోజన, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ శ్రీవాణి, మెసెంజర్ సాయిలు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

### ఉచిత రాకపోకలు సాగించేలా అనుమతి ఇవ్వాలని వినతి



సమావేశంలో పాల్గొన్న ఫోర్ వీలర్ యజమానులు, డ్రైవర్లు

భిక్కనూరు, ఫిబ్రవరి 15 : మండలంలోని ఫోర్‌వీలర్ వాహనదారులకు ఉచితంగా రాకపోకలు సాగించేలా అనుమతి ఇవ్వాలని టోల్‌ప్లాజా మేనేజర్‌కు ఫోర్‌వీల్ వాహనదారులు శనివారం వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో సీఐ సంపత్‌కుమార్, ఎస్సై ఆంజనేయులు సమక్షంలో టోల్ ప్లాజా సిబ్బంది శనివారం సమావేశం నిర్వహించారు. టోల్ ప్లాజా యాజమాన్యం ఎలాంటి టోల్ రుసుము లేకుండా రాకపోకలు సాగించేలా అనుమతి ఇవ్వాలని ఫోర్‌వీలర్ వాహనదారులు కోరారు. కార్యక్రమంలో ఆర్టీఐ జిల్లా ప్రతినిధి గంగళ రవీందర్, న్యాయవాది లింగాల రాజాబాబు గౌడ్, కర్రోల్ల రాజు, భిక్కనూరు పట్టణ ఫోర్‌వీల్ వాహనదారులు పాల్గొన్నారు.

### చెక్కు అందజేత



బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

బీబీపేట్, ఫిబ్రవరి 15 : మండలంలోని తుజాల్‌పూర్ గ్రామానికి చెందిన నవీన్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీఆర్‌ఎస్ పార్టీ సభ్యత్వం ఉండడంతో మాజీ ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ మృతుడి కుటుంబానికి రూ.2లక్షల చెక్కును శనివారం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు స్వామి, నాయకులు రాజు, పరశురామ్, సుధాకర్, నరేశ్, కిషన్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సేవాలాల్ జయంతి



కామారెడ్డిలో సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న అదనపు కలెక్టర్ విక్టర్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 15 : జిల్లా వ్యాప్తంగా సేవాలాల్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో, బాన్సువాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సేవాలాల్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి పూలమాల వేసి నివాళులర్పించారు. బాన్సువాడ మండలం రాంపూర్ తండాలోని జగదాంబాదేవి, సేవాలాల్ మహరాజ్ ఆలయంలో సేవాలాల్ మహరాజ్ జయంతి, భోగ్‌బండార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. మాచారెడ్డి, భిక్కనూరు, రాజంపేట్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట, రామారెడ్డి, లింగంపేట తదితర మండలాల్లో సేవాలాల్ జయంతి, భోగ్‌బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వృక్షార్చన పోస్టర్ల ఆవిష్కరణ



వృక్షార్చన పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉమ్మడి జిల్లాల జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

నిజాంసాగర్, ఫిబ్రవరి 15 : మాజీ సీఎం కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం మహ్మద్‌నగర్ మండల కేం ద్రంలో ఉమ్మ డి జిల్లాల మాజీ జెడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు చేతుల మీదుగా హరిత సేన ఆధ్వర్యంలో వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ వాజీద్ అ లీ, రామాగౌడ్, డి. విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD. ABR/DISPUTE NO.297 OF 2024**

**Between:**
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Nizamabad Branch .....Disputant

and

**Mr.N.JAYACHAND** and others .... Opponents

**NOTICE**

To,
**Opponent No.4**
**4. Karka Santhosh, S/o. K.Maruthi, Aged about: 36 Yrs, Occ: SGT, M. P U P S-Khemraj Kallali, Mdl: Jukkal, Dist.: Kamareddy: R/o. H.No.2-60, Mattampally, Mdl: Bichkunda, Dist. Kamareddy.**

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Summons were issued to you, but you have failed to receive the same. The above Dispute is posted on **05-03-2025** for your appearance. On that day you have to appear in person at **11-00 A.M.** before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD.**

### బాధితకుటుంబానికి ఆర్థికసాయం

రామారెడ్డి, ఫిబ్రవరి : సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు శుక్రవారం సంగోజివాడి రాజశేఖర్ నివాస గుడిసె కాలిపోయింది. విషయం తెలుసుకున్న ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం, రూ. రెండు వేల నగదు అందజేశాడు. ఆయనవెంట బీఆర్‌ఎస్ నాయకులు గడీల దుత్తూరావు, కిషన్‌రావు, యూత్ నాయకుడు గోల్ల స్వామి, రఘుపతి, గంగరాజు ఉన్నారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD. ABR/DISPUTE NO.297 OF 2024**

**Between:**
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Nizamabad Branch ...Disputant

a n d

Mr.N.JAYACHAND, and others .... Opponents

**NOTICE**

To,
**Opponent No.2**
**2. Angade Ashok, S/o. A.Amresh, Aged about 51 Yrs, Occ:Telugu Pandit Gr-II, MPUPS - Khemraj Kallali, Mdl: Jukkal, Dist: Kamareddy: R/o. H.No.1-31, Vill: Fathlapur, Mdl: Bichkunda, Dist. Kamareddy.**
**Opponent No.3**
**3.Sabadewar Ganeshwar, S/o. S.Manik Rao, Aged about:40 Yrs, Occ:SGT., MPUPS- Khemraj Kallali, Mdl: Jukkal, Dist. Kamareddy, R/o. H.No.4-28, Pedda Edgi, Mdl: Jukkal, Dist.: Kamareddy.**
**Opponent No.5**
**5.Pathiwar Sandeep S/o. P.Shyam Rao, Aged about: 31 Yrs, Occ: SGT., MPUPS-Khemraj Kallali, Mdl: Jukkal, Dist.: Kamareddy, R/o. H.No.6-32/32/1. Nr. Shekar Shopping Mall, Rajula X Road, Bichkunda, Dist. Kamareddy.**

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Summons were issued to you, but you have failed to receive the same. The above Dispute is posted on **05-03-2025** for your appearance. On that day you have to appear in person at **11-00 A.M.** before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT NIZAMABAD. ABR/DISPUTE NO.292 OF 2024**

**Between:**
M/s.Margadarsi Chit Fund Pvt.Ltd., Nizamabad Branch ...Disputant

a n d

**Mr.L.RAJESHWAR,** and others .... Opponents

**NOTICE**

To,
**Opponent No.3**
**3.Gajawada Nagaraju, S/o. G.Nagabhushnam, Aged About:39 Yrs, Occ:Business, Prop: M/s. Shiva Kirana and Super Market, Nizamsagar Road, Kamareddy, R/o.3-7-22,Harijanawada, Kamareddy.**
**Opponent No.4**
**4.Yacham Srinivas, S/o. Y.Krishna Murthy, Aged about: 39 Yrs, Occ: Business, Prop:M/s. Vishwanetrini Medical and Surgical Agencies, Vivekananda Colony, Nizamabad. R/o.H.No.9-97 4th Street, Kalki Nagar, Devanpally, Kamareddy.**
**Opponent No.5**
**5.Mamidi Mohan, S/o. M.Narayana, Aged About: 44 Yrs, Occ:Business, Prop:M/s. Sri Venkateshwara Medical & Gen.Store, Main Road, Devanpally, Kamareddy, R/o. New House, Gayathri Nagar, Devanpally, Kamareddy.**
**Opponent No.7**
**7. Labhishetty Srinivas, S/o. L.Bhairaiah, Aged about: 49 Yrs, Occ: Business, Prop: M/s. Sri Prabhava Pharmacy, Nr. Kakatiya School, Vidyanagar, Kamareddy, R/o. Flat No.405, H.No.5-3-354/405, Sri Balaji Apartments, Vidyanagar Colony, Kamareddy.**

Take notice that the above dispute is filed against you and others for recovery of money. Summons were issued to you, but you have failed to receive the same. The above Dispute is posted on **05-03-2025** for your appearance. On that day you have to appear in person at **11-00 A.M.** before the Deputy Registrar referred above. Other wise the case will be decided ex-parte.

**Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, NIZAMABAD.**

## వివిధ కారణాలతో ముగ్గురి మృతి

- అప్పుల బాధతో ఉరేసుకొని ఇద్దరు..
- కరెంటు షాక్‌తో మరొకరు..



నర్సయ్య (ఫైల్)

రామారెడ్డి, ఫిబ్రవరి15: మండలంలోని ఇసన్నపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి శుక్రవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో చోటు చేసుకున్నది. రామారెడ్డి ఏఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. దర్ని నర్సింహులు అలియాస్ నర్సయ్య (44) మూండేండ్లక్రితం గ్రామంలో నూతనంగా ఇల్లు నిర్మించుకున్నాడు. ఇల్లు నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా దవాఖానకు తరలించామని ఏఎస్సై తెలిపారు.

**నిజాంసాగర్‌లో మరొకరు..**

నిజాంసాగర్, ఫిబ్రవరి 16 : అప్పుల బాధతో వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకున్నది. ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బాన్సువాడ మండలం బుడ్మి గ్రామానికి చెందిన బొక్కి జీవన్ (38), లక్ష్మి భార్యాభర్తలు. వారు తొమ్మిదేండ్ల క్రితం మేస్త్రీ పనులు చేసుకునేందుకు వచ్చి నిజాంసాగర్‌లో స్థిరపడ్డారు. వారికి ఇద్దరు కూతుర్లు ఉండగా.. పెద్ద కుమార్తె పెండ్లి కోసం అప్పులు చేశారు. రోజురోజుకూ అప్పులు పెరిగిపోతుండడంతో భార్యాభర్తలిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఇటీవల భార్య లక్ష్మి పుట్టింటికి వెళ్లిపోవడంతో జీవితంపై విరక్తి చెందిన జీవన్ ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

**విద్యుత్ షాక్‌తో ఒకరు..**

లింగంపేట(తాడ్వాయి), ఫిబ్రవరి 15: తాడ్వాయి మండలం దేవాయిపల్లి గ్రామానికి చెందిన చిందం మల్లయ్య (48) కరెంట్ షాక్‌తో మృతిచెందాడు. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన ప్రకారం.. శుక్రవారం రాత్రి మల్లయ్య బంధువుల పెండ్లి పందిరి కోసం చెట్టు కొమ్మలు తీసుకురావడానికి గ్రామానికి చెందిన జగన్‌తో కలిసి వెళ్లాడు. మల్లయ్య చెట్టుపై ఎక్కి కొమ్మలు నరుకుతున్న సమయంలో కొమ్మ విరిగి చెట్టు సమీపంలోని విద్యుత్ తీగలపై పడింది. ఆ సమయంలో విద్యుత్ సరఫరా ఉన్నందున కరెంట్ షాక్ తగిలి ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. మృతుడి భార్య కిష్టవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

### కోళ్లు తరలించకుండా చెక్‌పోస్టు ఏర్పాటు



కోళ్లను వెన్కకి పంపిస్తున్న పశువైద్యసిబ్బంది

మద్నూర్, ఫిబ్రవరి 15: వింత వ్యాధితో కోళ్లు చనిపోతున్న దృష్ట్యా జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. శనివారం మండలంలోని సలాబత్‌పూర్ అంతర్రాష్ట్ర సరిహద్దు వద్ద పశువైద్య సిబ్బంది చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనంపై మహారాష్ట్ర నుంచి కోళ్లు తీసుకువస్తున్న వ్యక్తిని పట్టుకొని, వెనక్కి పంపించారు. బర్డ్‌ఫ్లూ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని పశువైద్యాధికారి వినీత్‌కుమార్ తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎవరూ కోళ్లు తీసుకురావద్దని ఆయన సూచించారు.

### విద్యార్థులకు పెన్నులు, పుస్తకాల పంపిణీ

లింగంపేట, ఫిబ్రవరి15: మండలంలోని ఐలాపూర్ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన నర్సయ్య పెన్నులు, పుస్తకాలు, పలకలు, పెన్సిల్లు పంపిణీ చేశారు. నర్సయ్య కూతురు మెహర్‌వాణీ మృతి చెందడంతో ఆమె జ్ఞాపకార్థం 11 వేల రూపాయల విలువైన వస్తువులను విద్యార్థులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దామోదర్, ఉపాధ్యాయులు నరేశ్, పద్మ, శివనంద, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేసి దాత నర్సయ్య

## పకడ్బందీగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు



ప్రాక్టికల్ పరీక్షలను పరిశీలిస్తున్న జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం

లింగంపేట, ఫిబ్రవరి15: జిల్లా వ్యాప్తంగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు పక డ్బందీగా నిర్వహిస్తున్న ట్లు జిల్లా ఇంటర్ నోడల్ అధికారి షేక్ సలాం అ న్నారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ జూనియ ర్ కళాశాలలో శనివారం నిర్వహించిన బాటనీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ ప్రాక్టికల్ పరీక్షలను పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కళాశాలల్లోపరీక్షలు నిఘా నీడలో కొనసాగుతున్నాయన్నారు.

## సీఆర్పీల కుటుంబాలను ఆదుకోవాలి



లింగంపేటలో సీఆర్పీలకు మౌనం పాటించి నివాళులు అర్పిస్తున్న ఎస్ఎస్‌ఏ సిబ్బంది

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 15: రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సీఆర్పీల కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఎల్లారెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగులు కోరారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని సీఆర్పీ కార్యాలయం వద్ద ఈనెల 14న మెదక్ జిల్లా చేగుంట మండలానికి చెందిన ఇద్దరు సీఆర్పీలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మౌనం పాటించి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మృతిచెందిన సీఆర్పీల కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే రూ.20 లక్షలు అందజేసి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంఐఎస్ కో–ఆర్డినేటర్ అశోక్, ఐఈఆర్‌టీ వెంకటేశం, కంప్యూటర్ ఆపరేటర్ కాశీరాం, సీఆర్పీలు దత్తాత్రి, మహిపాల్, విజయలక్ష్మి, పీటీఐ రత్నయ్య తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట, ఫిబ్రవరి15: విధి నిర్వహణలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఆర్పీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఎస్ఎస్‌ఏ సిబ్బంది ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సీఆర్పీల చిత్ర పటాలకు పూలమాలలు వేసి, మౌనం పాటించి నివాళులు అర్పించి మాట్లాడారు. ఎంఐఎస్ కో–ఆర్డినేటర్ స్వప్న, సీఆర్పీలు గంగాధర్, విజయ్, రాజు, కంప్యూటర్ ఆపరేటర్ రాజు, పీటీఐ రాజేశ్, ప్రసాద్, మెసేంజర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

నిజాంసాగర్, ఫిబ్రవరి 15 : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మెదక్ జిల్లా చేగుంటకు చెందిన సీఆర్పీల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు డిమాండ్ చేశారు. నల్ల బాడ్జీలతో నిరసన తెలిపి, మౌనం పాటించారు. కార్యక్రమంలో ఎంఈవో తిరుపతిరెడ్డి, ఐఈఆర్టీ సాయిలు, సునీల్, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్, సీఆర్పీ నర్సింహులు, మెసెంజర్ పంచాక్షరి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలలుగా శుభ్రం చేయని మురికి కాలువలు



సోమార్‌పేట్ గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేసుకుంటున్న గ్రామస్తులు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 15: గడిచిన ఆరు నెలలుగా ఆ గ్రామంలో మురికి కాలువలను శుభ్రం చేసిన నాథుడే లేడు. మురికికాలువలు చెత్తతో నిండి దుర్వాసన వస్తుండడంతో గ్రామస్తుల అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. మండలంలోని సోమార్‌పేట్ గ్రామంలో ఆరునెలలుగా ము రికికాలువలను శుభ్రం చేసే వారు లేకపోవడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. ఇండ్లలోకి దుర్వాసన వస్తుండడంతో ప్రజలు అనారోగ్యాలకు గురి కావాల్సిన పరిస్థితి నెలకొన్నది. సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి కావడంతో గ్రామాన్ని పట్టించుకునే నాథులు లేకుండా పోయారని ప్రజలు వాపోతున్నారు. గ్రామ కార్యదర్శి, ప్రత్యేకాధికారి ఉన్నా తమ వెతలు తీరడం లేదని, చివరకు వారు తమ ఇండ్ల ముందరి మురికికాలువలను ఎవరికి వారే శుభ్రం చేసుకుంటున్నారు. దీనిపై.. గ్రామ కార్యదర్శి రాజుతో మాట్లాడగా తాను సోమార్‌పేట్‌కు వచ్చి రెండు నెలలు అవుతున్నదని, గ్రామంలో ఆరు నెలలుగా మురికి కాలువలు శుభ్రం కానిమాట వాస్తవమేనన్నారు. గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో శుభ్రం చేయించలేకపోయానన్నారు. ప్రైవేట్ లేబర్‌ను ఎంగేజ్‌కు తీసుకొని తొందరలో మురికికాలువలను శుభ్రం చేయిస్తానన్నారు. గ్రామ ప్రత్యేకాధికారి గిరిధర్‌తో మాట్లాడగా.. గ్రామకార్యదర్శికి చెప్పానని, రెండు రోజుల్లో శుభ్రం చేయిస్తారని ఆయన పేర్కొన్నారు.

### వందశాతం పన్నులు వసూలు చేయాలి

లింగంపేట, ఫిబ్రవరి15: మండలంలోని అన్ని గ్రామాల్లో మార్చి నెలాఖరువరకు వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని ఎంపీడీవో నరేశ్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం గ్రామాల కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పన్నుల వసూలుతోపాటు పేరుకు పోయిన బకాయిలు సైతం వసూలు చేయాలని సూచించారు. వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో మల్హరీ తదితరులు పాల్గొన్నారు.

### తాగునీటిసమస్య రాకుండా చూసుకోవాలి

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 15: ఎండా కాలంలో గ్రామంలో ఎటువంటి నీటి సమస్య రాకుండా చూసుకోవాలని ఎంపీవో ప్రకాశ్ గ్రామకార్యదర్శి ప్రకాశ్‌కు సూచించారు. శనివారం మండలంలోని వెంకటాపూర్‌ను ఆయన సందర్శించారు. గ్రామంలోని పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలించిన ఆయన మొక్కలు ఎండిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.